RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 471 గురువారం 19 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదు..

**పాక్‌తో ఒప్పందంలో మూ ప్రమేయం లేదు**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ**



## ఆపరేషన్ 'సింధు'

**ఇరాన్ నుంచి భారతీయుల తరలింపునకు ఏర్పాట్లు!**


ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ సింధు' అని పేరు పెట్టినట్లు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.



## విమాన ప్రమాదం మృతుల్లో 202 మందిని గుర్తింపు..

**157 మృతదేహాలు కుటుంబాలకు అప్పగింత**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 202 మందిని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. ఇప్పటి వరకు 157 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు.






## ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు

విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి

ఏపీ, తెలంగాణ కీలక నేతల ఫోన్లు ట్యాప్!

తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న వ్యవహారం

మాజీ సీఎం చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

విజయవాడ, జూన్ 18, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం అందుతోంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగు కేసులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు కొత్త మలుపునకు దారి తీసినట్లు

మిగతా 2లో

రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. ప్రభాకర్ రావు నేతృత్వంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఈ కార్యకలాపాలకు కేంద్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ప్రభాకర్ రావు, గతంలో అమెరికాకు వెళ్లిపోయి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2025 జూన్ 9న హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో ప్రభాకర్ రావు రాజకీయ నిఘా కోసం ప్రత్యేకంగా ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అంగీకరించినట్లు సమాచారం. ఈ విభాగం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రముఖుల ఫోన్లను 'మావోయిస్టు' ముసుగులో ట్యాప్ చేసినట్లు ఆయన విచారణలో తెలిపినట్లు వెల్లడైంది. ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, భుజంగరావు వంటి వారు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు వాంగ్మూలం ఇచ్చారు. అయితే, ప్రభాకర్ రావు ఈ ఆదేశాలను ఖండిస్తూ, ఆదేశాలకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలని సిట్ అధికారులకు ఎదురు ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తోంది

## 200 కొత్త రైళ్లు వచ్చేస్తున్నాయ్

50 నమో భారత్, 100 మెమూ రైళ్లు

తెలంగాణలోనే తయారీ

తీరనున్న ప్యాసింజర్ రైళ్ళ కొరత

ఎక్స్‌లో వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



హైదరాబాద్, జూన్ 18, పట్టాలపై పరిగెత్తడానికి కొత్తగా 200 రైళు్లు తయారవుతున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. వీటిలో చాలావరకు తెలంగాణలోనే తయారవుతుడం విశేషం. వీటిలో అధునాతన ట్రైన్స్ ఉన్నాయి. ఇటీవలే రైల్వే ట్రాక్లు మార్చడంతో పాటు వాటి స్పీడ్ లిమిట్ కూడా పెంచడంతో దానికి తగ్గట్టుగా మోడ్రన్ రైళ్లను అందుబాటులోకి తెస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోను రైల్వే మంత్రి తన సోషల్ మీడియా హ్యాండిల్ లో పోస్ట్ చేసారు. లేటెస్ట్ గా తయారైన రైళ్లలో 50 నమో భారత్ ట్రైన్స్ ఉన్నాయి. ఇవి పూర్తిగా ఏసీతో ఉండే ప్యాసింజర్ ట్రైన్స్. ప్రయోగాత్మకంగా గుజరాత్‌లో అహ్మదాబాద్ నుంచి భుజ్, బిహార్‌లో పాట్నా నుంచి జయ్‌నగర్ వరకూ నడిపారు. వీటికి ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో మరో 50 నమో భారత్ ఏసీ రైళ్లను దేశవ్యాప్తంగా నడపడానికి రెడీ చేసారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా

మిగతా 2లో



## ఏసీబీకి కేటీఆర్ లేఖ

**ఏసీబీకి సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై కేటీఆర్ సమాధానం**


## కేసీఆర్ వ్యాఖ్యలను వక్రీకరించారు

**సంప్రదింపుల్లేకుండా కృష్ణా-గోదావరి అనుసంధానం చేయరాదు**

**అపెక్స్ కమిటీ మీటింగ్ ఎజెండాలో సుస్పష్టం**

**ఒకటో అంశం మాత్రమే చెప్పి ఐదోది దాచేశారు**

**బనకచర్లపై ముఖ్యమంత్రి అబద్ధాలు: మజీ మంత్రి హరీశ్‌రావు**





## ఫ్లైవోవర్ ప్రారంభానికి... ముహూర్తం ఖరారు

**అందుబాటులోకి రానున్న గచ్చిబౌలి కొండాపూర్ ఫ్లైఓవర్**

**తీరనున్న ట్రాఫిక్ కష్టాలు**

**28న లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

నగరంలోని గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్(పైవంతెన) ప్రారంభానికి శుభ ముహూర్తం ఖరారైంది. ఈనెల 28న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఫ్లైఓవర్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. దివంగత నాయకుడు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) ఫ్లైఓవర్‌గా దీనికి నామకరణం చేశారు.

## రైతుల ప్రయోజనాలే ముఖ్యం

**నీటి విషయంలో రాజీపడేదేలేదు**

**ప్రభుత్వంపై బురద చల్లేందుకు బీఆర్ఎస్ రాజకీయాలు**

**ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు**

**గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం**

**అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం**

**కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలు ప్రదర్శన**




హైదరాబాద్: రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.గతంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలు సీఎం రేవంత్ రెడ్డి ప్రదర్శించారు. గోదావరి జలాలపై 2019 అక్టోబర్‌లో కేసీఆర్, జగన్ సమావేశమయ్యారని, గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారని అన్నారు. సీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తానని

మిగతా 2లో

## అన్యాయం జరగనివ్వం

**రాష్ట్రానికి అన్యాయం చేసే ఏ అంశాన్ని అంగీకరించం**

**కేంద్రం అన్ని అంశాలను పరిశీలిస్తోంది**

**అఖిలపక్ష ఎంపీల సమావేశంలో పాల్గొన్న బీజేపీ ఎంపీలు**



## ఆపరేషన్ సింధు'

ఢిల్లీ: ఇజ్రాయెల్ టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తున్న వేళ, జూన్ 17న ఉత్తర ఇరాన్ నుంచి ఆర్మేనియాకు చేరుకున్న 110 మంది విద్యార్థులను భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. వీరంతా ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి ఓ స్పెషల్ ఫ్లైట్‌లో ఇండియాకు బయల్దేరారు. జూన్ 19న తెల్లవారు జామున వీరు ఢిల్లీకి చేరుకోనున్నారు. విదేశాల్లో ఉన్న మన పౌరుల భద్రతకు భారత్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.ఇజ్రాయెల్ చేస్తున్న క్షిపణి దాడులతో టెహ్రాన్ నగరం దద్దరిల్లుతోంది. దీనితో అక్కడి భారత ఎంబసీ ప్రత్యేక అడ్వైజరీని జారీ చేసింది. తక్షణమే ఆ నగరాన్ని వీడాలని భారత పౌరులను కోరింది. ముఖ్యంగా టెహ్రాన్ వెలుపల ఉన్న సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని భారతీయులకు సూచనలు చేసంది. ఇప్పటి వరకు భారత ఎంబసీని సంప్రదించని భారతీయులు, వెంటనే భారత దౌత్యాధికారులను సంప్రదించాలని కోరింది.

## విమాన ప్రమాదం మృతుల్లో 202 మందిని గుర్తింపు..

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 202 మందిని డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించారు. ఇప్పటి వరకు 157 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. మరో 33 మంది మృతుల గుర్తింపు, వారి మృతదేహాల అప్పగింత ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఐదుగురి డీఎన్ఏ పరీక్షలు ఇంకా జరుగుతున్నాయని చెప్పారు. 15 మృతదేహాల గుర్తింపు కోసం కుటుంబ సభ్యుల నుంచి అదనపు నమూనాలు సేకరించాల్సి ఉన్నదని అన్నారు. మరో 10 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు. కాగా, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఇద్దరు విదేశీయుల మృతదేహాలను వారి దేశాలకు పంపించారు. 11 మృతదేహాలను గుజరాత్ బయట ఉన్న ఇతర రాష్ట్రాలకు తరలించారు. డీఎన్ఏ టెస్ట్ ద్వారా గుర్తించిన 202 మృతదేహాల్లో ఎక్కువగా రోడ్డు మార్గం ద్వారా గుజరాత్‌లోని పలు ప్రాంతాలకు అంబులెన్స్‌లో పంపారు. విమానంలో ప్రయాణించి మరణించిన వారిలో 123 మంది భారతీయులు, 27 మంది బ్రిటన్ జాతీయులు, నలుగురు పోర్చుగీస్ పౌరులు, ఒక కెనడియన్ ఉన్నారు. ప్రయాణికులు కాని నలుగురు విమాన ప్రమాదం జరిగిన ప్రాంతంలో మరణించారు.

## 200 కొత్త రైళ్లు వచ్చేస్తున్నాయ్

దగ్గర దూరాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్ళ కొరత విపరీతంగా ఉంది. దాన్ని అధిగమించడం కోసం రైల్వే శాఖ 100 రైళ్లను రెడీ చేసింది. ఇవన్నీ తెలంగాణలోని కాజీపేట రైల్వే ఫ్యాక్టరీలో తయారయ్యాయి. సాధారణంగా మెమూ రైళ్లకు 8-12 బోగీలు ఉంటాయి. కానీ కొత్తగా ప్రవేశపడుతున్న రైళ్లకు 16-20 బోగీలు ఉండనున్నాయి. వీటితో ప్యాసింజర్ రైళ్ళ కొరత చాలా వరకూ తీరనున్నట్టు రైల్వే మంత్రి తెలిపారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించే సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన నాన్-ఏసీ అమృత్ భారత్ రైళ్లు ప్రస్తుతం మూడు ఉన్నాయి. అవికాక 6రైళ్లు రెడీ అయ్యాయి. ఇప్పుడు మరొక 50 అమృత్ భారత్ ట్రైన్లను తయారు చేస్తున్నట్టు అశ్విని వైష్ణవి ప్రకటించారు. ఈ అమృత్ భారత్ రైళ్ళ లో కేవలం జనరల్, స్లీపర్ క్లాసులు మాత్రమే ఉంయి. ఈ ప్రకటనతో మొత్తం మీద సామాన్యుల కష్టాలను ఇన్నాళ్లకు రైల్వే గుర్తించింది అన్న కామెంట్స్ వినపడుతున్నాయి

## రైతుల ప్రయోజనాలే ముఖ్యం

కేసీఆర్ అన్నట్లు నమస్తే తెలంగాణలో రాశారని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉందని, రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని గుర్తు చేశారు.కేసీఆర్- జగన్ చర్చల సారాంశాన్ని తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని అన్నారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో పాల్గొని కేంద్రానికి కేసీఆర్, హరీశ్‌రావు ఏం చెప్పారో అందరికీ తెలియాలని, రైతుల ప్రయోజనాలను కాపాడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కొన్ని వాస్తవాలను కూడా ప్రజల ముందు ఉంచుతున్నామని, ఎంతో అనుభవం ఉందన్న వారే రాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. ప్రజలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారం పోయాక మరో విధంగా మాట్లాడుతున్నారని,చచ్చిపోయిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ ఉద్వేగాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. సాగునీటి పారుదలశాఖ పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉందని, ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని, తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని సీఎం అన్నారు. 21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించిందని, ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారని, 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరేనన తెలిపారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నామని, నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తామని, గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించామన అన్నారు. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారని గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారిందని అన్నారు.

# బిగ్ ట్విస్ట్

అయ్యింది. అప్పట్లో కెసిఆర్ తో జగన్మోహన్ రెడ్డికి ఉన్న స్నేహం కారణంగానే చంద్రబాబు, లోకేష్ ను అప్పటి తెలంగాణ సర్కార్ టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్ ట్యాపింగు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడారని.. అందులో కాంగ్రెస్ తో పాటు బిజెపి నేతలు బాధితులుగా మిగిలారన్న విమర్శలు ఉండేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్పదని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అందించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపింగు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.

నా ఫోన్ ట్యాప్ చేశారు

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ సంచలనం. గత సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నేతలు, సినీ నటులుతోపాటు.. తనకు గిట్టని జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఏ1 గా ఉన్న ప్రభాకర్‌రావు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చారు. ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ పీసీసీ చీఫ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ వైఎస్.షర్మిల బాంబు పేల్చారు.తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ఫోన్లు కూడా ట్యాప్ చేయబడినట్లు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాల వెనుక ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు బృందం ఉందని, ఈ విషయంలో గోప్యత కోసం కోడ్ భాషను ఉపయోగించినట్లు షర్మిల ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడుతున్నారన్న సమాచారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికప్పుడు చేరవేయబడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను గుర్తించిన వైఎస్ షర్మిల, తన గోప్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బృందం, షర్మిల ఫోన్ సంభాషణలను అత్యంత గోప్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ కార్యకలాపాలను కనుగొన్న షర్మిల, తన సంభాషణలు రహస్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయం ఆమె అనుచరుల ద్వారా ఒక పోలీసు అధికారి ద్వారా హెచ్చరికగా తెలిసినట్లు కూడా ఆమె పేర్కొన్నారు

# మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదు..

ఇటీవలే భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపానని, రెండు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం తన ఘనతే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ ప్రకటనపై మోదీ మౌనం వీడాలని, ఆయన వ్యాఖ్యలపై స్పష్టతనివ్వాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాక్‌తో కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా పాత్రపై ప్రధాని తొలిసారి స్పందించారు. మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కెనడా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు కోసం అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ సమావేశం కావాల్సి ఉంది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఉన్నపలంగా ట్రంప్ కెనడా నుంచి అమెరికా వెళ్లిపోయారు. దీంతో ప్రధాని మోదీ.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడారు.భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌తో ప్రధాని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. దాదాపు 35 నిమిషాల పాటూ ఇద్దరూ ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ట్రంప్‌కు మోదీ వివరించినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి మిలటరీ స్థాయి చర్చలు జరిగాయన్నారు. ఇతరుల మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పినట్లు మిస్రీ వివరించారు.

## రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వం

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వమని బీజేపీ ఎంపీలు రఘునందన్, డీకే అరుణ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష ఎంపీల మీటింగ్‌లో వారు పాల్గొన్నారు. అనంతరం ఎంపీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే ఏ అంశాన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలతోనే సమావేశంలో తాము పాల్గొన్నట్లుగా తెలిపారు. మీటింగ్‌లో చర్చించిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు.'కేంద్రమంత్రిని కలిసి తెలంగాణ రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని వివరిస్తాం. బనకచర్ల విషయానికి సంబంధించి కేంద్రం అన్ని అంశాలను పరిశీలిస్తోంది. గోదావరి జలాల్లో మన కేటాయింపుల్లో ఎంత వాడుకున్నాం గోదావరిపై పెండింగ్ ప్రాజెక్టులెన్ని వాటిని ఎందుకు పూర్తి చేయలేదు? ప్రాజెక్టులకు అనుమతులు సాధించే ప్రయత్నం ఎందుకు చేయలేదు' అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ ఎంపీలు ప్రశ్నించారు.

## ఏసీబీ అధికారులకు కేటీఆర్ లేఖ

సెల్‌ఫోన్ అప్పగించాలనే అంశంపై ఏసీబీ(అవినీతి నిరోధక శాఖ) నోటీసుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు(ఫండమెంటల్ రైట్స్), వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చించారు. అనిశా అధికారులు ఆదేశించినట్లుగా సెల్‌ఫోన్‌ను, ల్యాప్‌టాప్‌ను వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదులు కేటీఆర్‌కు చెప్పినట్టుగా సమాచారం. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రెండు రోజుల క్రితమే ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. విచారణ అనంతరం తెలంగాణ భవన్?కు వెళ్లిన కేటీఆర్, అక్కడ ఆ పార్టీ నేత హరీశ్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. రెండోసారి పిలిచినప్పటికీ చట్టంపై గౌరవంతో వెళ్లానని వివరించారు, ఉదయం నుంచీ ఒకటే ప్రశ్న తిప్పి తిప్పి అడిగారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ(అవినీతి నిరోధక శాఖ) అధికారులని తానే ప్రశ్నించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి జైలుకెళ్లినందుకు, మమ్మల్నీ కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మమ్మల్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని కేటీఆర్? ఆరోపించారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోండని ఏసీబీ అధికారులకు చెప్పానని వివరించారు. అదే చేసి ఉంటే జైల్లో విశ్రాంతి తీసుకుంటానని కేటీఆర్ తెలిపారు. ఇలా తనపై వందల కొద్దీ కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా భయపడేది లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై పలు విమర్శలను గుప్పించారు.

## ఫ్లైఓవర్ ప్రారంభానికి ముహూర్తం ఖరారు -

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్(ఫ్లైవంతెన) ప్రారంభానికి శుభ ముహూర్తం ఖరారైంది. ఈనెల 28న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఫ్లైఓవర్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. దివంగత నాయకుడు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) ఫ్లైఓవర్‌గా దీనికి నామకరణం చేశారు. ప్రారంభోత్సవానికి ముందే పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని మేయర్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు ఆదేశించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ కష్టాల నుంచి వాహనచోదకులకు ఊరట లభించనుంది. ఔటర్? రింగు రోడ్డు నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఈ ఫ్లైఓవర్? చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మరింత మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. ఈ పైవంతెన వల్ల ప్రయాణ సమయం ఆదాతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. అలాగే కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అక్కడి నుంచి కొండాపూర్ ప్రాంతాలకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు ఈ పైవంతెన ద్వారా కలగనుంది.

## కేసీఆర్ వ్యాఖ్యలను రేవంత్ వక్రీకరించారు

హైదరాబాద్, జూన్ 18 : కృష్ణా-గోదావరి అనుసంధానానికి సంబంధించి సీఎం రేవంత్ వాస్తవాలను వక్రీకరించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంప్రదింపులు లేకుండా కృష్ణా-గోదావరి అనుసంధానానికి ముందుకెళ్తే.. తెలంగాణ ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించదని అపెక్స్ కమిటీ ఎజెండాలో స్పష్టంగా ఉన్నదని తెలిపారు. సగం మాత్రమే వెల్లడించిన ముఖ్యమంత్రి.. మిగితా అంశాలను దాచేశారని దుయ్యబట్టారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ వేదికగా కేసీఆర్ అంగీకారం తెలిపారని మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంపై హరీశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం ఆయన 'ఎక్స్' వేదికగా నాడు అపెక్స్ కౌన్సిల్‌లో జరిగిన అంశాలను కులంకశంగా వివరించారు. తనకు అనుకూలంగా ఉన్న అంశాన్నే చెప్పిన ముఖ్యమంత్రి అదే సమావేశంలోని ఐదవ ఎజెండాను ఉద్దేశపూర్వకంగా దాచేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. తన ట్వీట్‌తోపాటు అప్పటి ఎజెండా కాపీని హరీశ్ షేర్ చేశారు. ఎజెండా నెం.1లో పేర్కొన్న మేరకు 'ఏపీకి మిగులు జలాల ఆధారంగా రెండు ప్రాజెక్టులు నిర్మించేందుకు జీవో విడుదలైంది. తెలంగాణ ఎగువన ఉన్నందున నీటిపారుదల మొత్తం ఎత్తిపోతల పథకాలపైనే ఆధారపడి జరుగుతున్నది. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్-లో రెండు ప్రాజెక్టులపై తెలంగాణ అభ్యంతరాలు తెలిపింది. రెండు రాష్ట్రాల్లో కృష్ణా నదిపై ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణానికి 1000 టీఎంసీలు నీరు అవసరమని.. మరోవైపు ప్రతి ఏడాది 3000 టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నట్టు కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు.వృథా అవుతున్న నీటిని అవసరాలకు తగ్గట్టు వాడుకోవడంపై పలు సూచనలు చేశారు. ఈ అంశంపై రెండు రాష్ట్రాలు కూర్చొని వివాదం పరిష్కరించుకోవాలని మాత్రమే అపెక్స్ కౌన్సిల్‌కు సూచించారు' అయితే ఎజెండా-1 లోని అంశాన్ని పట్టుకుని బనకచర్లకు కేసీఆర్ అంగీకారం తెలిపారంటూ సీఎం బుధవారంనాటి మీడియా సమావేశంలో అబద్ధాలను వల్లెవేశారని,ఎజెండా-5లోని వాస్తవాలను దాచేశారని విరుచుకుపడ్డారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరగాలి





మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం,చేర్యాల సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్ఐలు మూడు గ్రామాలను సందర్శించారు, చేర్యాల ఎస్సై నిరేష్, గుర్జగుంట, గ్రామాన్ని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్, వంగపల్లి, గ్రామాన్ని కొమరవెల్లి ఎస్ఐ రాజు గౌడ్, కొమరవెల్లి పట్టణంలో సందర్శించారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎస్ఐలు మాట్లాడుత రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు, ఈ కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని ఇరవై నాలుగు, గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 18,:ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సూచించారు. చేగుంట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న ఇంటి నిర్మాణాలకు ఎంపీడీవో చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ తో, కలిసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ 400 నుండి 600 అడుగుల వరకు నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారుతో అన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి నగేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల నవీన్ కుమార్, స్టాలిన్ నర్సింలు, ఇమ్రాన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



**-ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణం చేపట్టాలి**

**-జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**

# సీపీఐతోనే సమస్యల పరిష్కారం

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ తెలిపారు. బుధవారం చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యుడు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మేస్త్రి సంఘం జిల్లా నాయకుడు కొమ్ము కనకరాజు లు సీపీఐలో చేరగా వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూరులో ఆవిర్భవించి వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పోరాటాల పార్టీగా ప్రజల గుండెల్లో




**-సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**-సిపిఎం నుంచి సిపిఐలో చేరికలు..**

నిలిచిందన్నారు. సిపిఐ నాటి నుండి నేటి వరకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలు, పెట్టుబడిదారులు, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల ఐదు వందల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై కార్మిక, కర్షక, విద్యార్థి, యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న గొప్ప పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్, కనుకుంట్ల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్దన్, చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మంద పవన్ పద్ధతి మార్చుకోవాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం, చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన పోనుగోటి శ్రీనివాసరెడ్డి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు కాదని, గత కొద్ది కాలంగా సొంత పనులు చేసుకుంటూ స్తబ్దతగా ఉన్నాడని అతనిని ఈరోజు సిపిఎం



**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తన పద్ధతి మార్చుకోవాలి**

**-సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి**

**-బండకింది అరుణ్ కుమార్**

మండల కమిటీ సభ్యుడనీ కనీస అవగాహన లేకుండా తప్పుడు ప్రకటనలు చేస్తూ అతనిని సిపిఐ పార్టీలో చేర్చుకున్నట్లు గా ప్రకటనలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఇలాంటి ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ హెచ్చరించారు, బుధవారం రోజున సిపిఎం చేర్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది, ఈ సమావేశంలో అరుణ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బూర్జువాశక్తులు బలపడుతున్నటువంటి తరుణంలో వామపక్ష ఐక్యతకు కృషి చేయాల్సిన సందర్భంలో వామపక్ష ఐక్యత కి విఘాతం కలిగించే విధంగా మంద పవన్ వ్యవహరించడం సరైనది కాదనీ అరుణ్ అన్నారు. చేర్యాల ప్రాంతలో గ్రామ గ్రామాన బలంగా ఉన్న సిపిఎం పార్టీని బలహీనపరిచి ఆస్థానంలో బలపడాలని సీపీఐ నాయకులు కళలు కంటున్నారని అరుణ్ ఎద్దేవా చేశారు, ఇలాంటి చర్యలు వామపక్షాల శక్తిని బలహీనపరిచే విధంగానే ఉంటుంది తప్ప బలపడే పరిస్థితి ఉండదని ఇలాంటి విధానాలు మానుకొని వామపక్ష ఐక్యతకు కృషి చేయాలని అన్నారు. గత కొంత కాలంగా సిపిఎం పార్టీ కార్యక్రమాలకు సమావేశాలకు దూరంగా ఉంటున్న పొనుగోటి శ్రీనివాసరెడ్డికి సిపిఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కింది స్థాయి నాయకులు తప్పులు చేస్తే సరిచేయాల్సింది పోయి జిల్లా కార్యదర్శి మంద పవన్ తానే తప్పుడు ధోరణి కి పాల్పడడం సమజసం కాదన్నారు, ఇప్పటి కైన సీపీఐ నాయకులు తప్పుడు ప్రకటనలు మానుకొని వామపక్ష ఐక్యతకు బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పోలోజు శ్రీహరి, మూస్త్యాల ప్రభాకర్, కాశెట్టి ఆంజనేయులు, దండ్ల రమేశ్, గందాల బాలు, గర్నేపల్లి చెంద్రం, ఔషర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా ఖబ్జా

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 18.:ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో మంచినీళ్ళ కుంట చెరువు సుమారు 5 ఎకరాలు ఉందని, కొంతమంది వ్యక్తులు చెరువులో మట్టి పోసి కబ్జా చేశారని, ఒకప్పటి కాలంలో రేజర్ల ప్రజలకు దాహార్తి తీర్చేదని , ఆ చెరువు భూగర్భ జలాలకు ఉపయోగపడేదని, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, మంచినీళ్ల కుంట చెరువు కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని, మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవట్లేదని,



**-రేజర్ల మంచినీళ్ళ కుంట చెరువు దర్జాగా ఖబ్జా**

**-ఖబ్జా పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు**



గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువును కబ్జా చేసిన కొంతమంది వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రేజర్ల గ్రామానికి చెందిన పి. అప్పిరెడ్డి, జి. కేశవరెడ్డి, చింతల వెంకటరామిరెడ్డి, దేశి రెడ్డి నాగిరెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, జి. ప్రతాపరెడ్డి ,సుబ్బారెడ్డి, చింతల కోటిరెడ్డి, వి నాగ లింగా చారి, బి కేశవరెడ్డి ,రంగారెడ్డి తదితరులు కలెక్టర్ , ఇరిగేషన్ కార్యనిర్వహణ ఇంజనీరు శాఖ ఖమ్మం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు

# పిల్లలకు బ్యాగుల మోత.. పెద్దోళ్లకు ఫీజుల మోత



-ఫీజుల మోతతో బేజారవుతున్న తల్లిదండ్రులు
-గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలలు
-డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్

మనప్రజాప్రతినిధి //సిద్దిపేటజిల్లా :ఇష్టారీతిగా ప్రైవేట్ పాఠశాలలు సిద్దిపేటలో వెలిశాయని, గత ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల పుట్టగొడుగుల ప్రైవేట్ పాఠశాలలు సిద్దిపేటలో పుట్టుకొచ్చాయని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి షాబుద్దీన్ ఆరోపించారు. పిల్లలకేమో పుస్తకాలతో బ్యాగుల మోత ఒకవైపు వారిని కన్న తల్లిదండ్రులకు ఫీజుల భారంతో బరువు బాధ్యతలు మరోవైపు జీవితాన్ని నెట్టుకొస్తున్నారని గత ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ప్రవేటు పాఠశాలలా లకు అండగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పిల్లలకు నోటి నిండా సన్నబియ్యంతో ముద్ద అందిస్తున్నామని, కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని చెప్పి ఆ పథకాన్ని అటకెక్కించారని, ఆ తరువాత ప్రైవేటు పాఠశాలల వసూలు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు ఇస్తారీతిన ఫీజులు వసూలు చేసుకోవచ్చని చెప్పి తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వందే న ని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి ఈ విషయంపై అవగాహన లేకుండా పేరుకే విద్యాశాఖ మంత్రిగా పని చేశారని,సిద్దిపేట నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఈ ప్రైవేట్ పాఠశాలలకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. సిద్దిపేట పట్టణంలోనే కాకుండా పరిసర ప్రాంత గ్రామాల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు ఇస్తారీతిగా వెలిశాయని, దీనికి ఆతటికి కర్త.. కర్మ.. క్రియ ముమ్మాటికీ హరీష్ రావు వే నని, ఆరోపించారు ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ లేకుండా పోయిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల తీరుపై ఖచ్చితంగా మంత్రుల దృష్టికి మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్.. సీనియర్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ మెరుగు రాజు.. ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్ల అనిల్ .. పలువురు పాల్గొన్నారు

# యోగా శిక్షణ తరగతులు




సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక మైనారిటీ గురుకుల కళాశాలలో అంతర్జాతీయ యోగా దివస్ జూన్ 21 సందర్భంగా బుధవారం రోజున ఖమ్మం జిల్లా మైనారిటీ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి మరియు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులు, జూనియర్ కళాశాల బాలురు సత్తుపల్లి ప్రిన్సిపాల్ కె. వెంకటరామయ్య పర్యవేక్షణలో కళాశాలలో ఉదయం యోగా ఇన్స్ట్రక్టర్ సిహెచ్ రామకృష్ణ విద్యార్థులకు యోగాకు సంబంధించి కొన్ని యోగాభ్యాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాణాయామం మొదలగు కొన్ని ప్రత్యేకమైన యోగాసనాలు వేయించారు. తదుపరి హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించినారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రభుత్వ హోమియో వైద్యశాల తల్లాడ వారు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులను పరీక్షించి వారికి తగిన ఔషధాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శిబిరాన్ని ప్రారంభించిన ఖమ్మం జిల్లా మైనారిటీ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి మరియు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులు, జూనియర్ కాలేజ్ బాలురు ప్రిన్సిపాల్ సత్తుపల్లి కె. వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య రహస్యం మనకు ప్రకృతిలో లభిస్తుందని దానిని అన్వేషించి వినియోగించుకున్నట్లయితే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిండు నూరేళ్లు జీవిస్తారని అలాగే ప్రకృతిలో లభించే మూలికలే పూర్వపు రోజులలో మనుషులను సుమారు 150 సంవత్సరాల వరకు జీవించేలా చేశాయని సమీపాన లభించే ఆకుకూరల నుండి ఫలాల వరకు నిత్యం మనం వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కానీ దీనికి భిన్నంగా నేడు ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడి సంపూర్ణ ఆయుష్షును పొందలేకపోతున్నారని తెలుపుతూ భారతీయ ఆయుర్వేద శాస్త్రానికి కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉందని అందుకు ఉదాహరణ ప్రముఖ ఆరోగ్య శాస్త్ర వైద్యుడు చరకుడు రాసిన చరక సంహిత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మట్టా నీలిమ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ఆరోగ్యమే మహాభాగ్యం అని మాట్లాడుతూ విద్యార్థులను విటమిన్స్ కు సంబంధించిన పలు ప్రశ్నలు అడిగి వారి సమాధానాలతో సంతృప్తి చెందారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఫ్ఎన్ఓ గౌతమి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలేజీ కోఆర్డినేటర్ డి.మమత స్కూల్ ఆర్డినేటర్ వై. శేషగిరి మరియు అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.


# సీఎం సహాయనిధి పేదల పాలిట వరం



మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జవహర్ నగర్ :ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి లబ్ధిదారునికి చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని కాసోజు సోమాచారి కి 60,000 రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ చారి , కాసోజు యాకచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన మంత్రి





మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ నియోజకవర్గం:ఎమ్మెల్యే పల్లా ని పరామర్శించిన తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ శాసనమండలి చైర్మన్, సుఖేందర్ రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,తమ్మినేని వీరభద్రం,ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని బుధవారం తెలంగాణ ఐటీ, పరి శ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# మూడు పువ్వులు ఆరు కాయలుగా కలప వ్యాపారం...



-యదేచ్ఛగా పట్టణానికి కలపను తరలిస్తున్న వ్యాపారులు
-చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా :కలప వ్యాపారుల స్వార్థానికి పచ్చని చెట్లు బలవుతున్నాయి. కలప స్మగ్లర్లు చెట్ల ను యథేచ్ఛగా నరికివేయడంతో రోజురోజుకూ అటవీ సంపద అంతరించి పోతోంది. పెద్ద పెద్ద వృక్షాలు సైతం కనుమరుగవుతున్నాయి. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. అయినా సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరి స్తున్నారు. కలప స్మగ్లర్లు , వేప, తుమ్మ వంటి చెట్లను విచ్చలవిడిగా నరికి ప్రతి నిత్యం గ్రామాల నుండి పట్టణానికి చేరవేస్తున్నారు. 'దొరికితే దొంగలు లేకపోతే దొరలు' అన్నట్టుగా మారింది పరిస్థితి.నిబంధనలు ఇవి ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం రైతు పొలాల్లో, రహదారులు, కొండల్లో చెట్లు నరికి వేయాలంటే ఓల్టా చట్టం ప్రకారం సర్వే నెంబరుతో సహా తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలలి. అనంతరం రెవెన్యూ అధికారులు పరిశీలించి అటవీ అధికారులకు నివేదిక పంపించాలి. అధికారుల అనుమతికోసం రూ.400 చలానా చెల్లించి రెండు శాఖల ఆమోదం లభించాకే చెట్లు నరికి తరలించే అవకాశం చేయాలి. క్షేత్రస్థాయిలో అధికారులకు ప్రజలు దరఖాస్తు చేస్తున్న దాఖలాలు లేవు. అడ్డగోలుగా చెట్లు నరికి వ్యాపారం నిర్వహిస్తున్నారు

# అక్షర అభ్యాసం కార్యక్రమం లో ఎస్ ఐ అశోక్



-విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకే ఉపయోగించుకోవాలి
-ఇల్లంతకుంట మండలం ఎస్సై సి అశోక్

మనప్రజాప్రతినిధి/మానకొండూర్ :ఇల్లంతకుంట మండలం లోని దాచారం గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు ఉపాధ్యాయుల సహకారంతో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు,అక్షర అభ్యాసం కార్యక్రమం లో ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల గ్రామ రక్షణకై నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం సీసీటీవీ సర్వే లైన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి చరవాణిని వదిలి విద్య వైపు దృష్టి పెడుతూ సాంకేతికాన్ని అవసరానికి మించి ఉపయోగించకూడదు అన్నారు. పదవ తరగతి లో 570 మార్కుల ఉత్తీర్ణత సాధించిన గొడుగు భావన కు ఎస్సై అభినందలు తెలియజేస్తూ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింహం,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్,మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో
## రూ. 73 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**-97,841 మంది జిల్లా రైతులకు లబ్ధి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా :జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద మూడు రోజుల్లో రూ. 73 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 97,841 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.73,85,58,689 డబ్బులు జమ అయ్యాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి బీసీ హక్కుల సాధన సమితి విజ్ఞప్తి



హైదరాబాద్( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఉన్నారని అందువల్ల 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వ0 స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... కేంద్ర ప్రభుత్వానికి కులగణన పై చిత్తశుద్ధి ఉంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపాలని, 42 శాతం రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉన్నందున, ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీ రిజర్వేషన్లు తేలకపోయినప్పటికీ పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వ్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం సిద్ధమవుతుందని కోర్టు తీర్పు కోసం చూస్తే మరింత జాప్యం అవుతుంది కాబట్టి ఎన్నికలకే మొగ్గు చూపుతున్నట్టు వార్త కథనాలు వస్తున్నాయని, పార్టీ పరంగా 42 శాతం బీసీలకు ఇస్తే ఒరిగేది ఏముందని అన్ని పార్టీలు 42 శాతం బీసీలకి ఇస్తే ఎవరో ఒక బీసీ గెలుస్తారు కానీ కేవలం ఒక పార్టీ బీసీకి ఇస్తే ఇతర రాజకీయ పార్టీలు డబ్బున్న అగ్రవర్ణాలకు టికెట్లు ఇచ్చి నిరుపేద గా జీవిస్తున్న బీసీలను ఎన్నికల్లో ఓడిస్తారని, కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు ఇస్తామని ప్రకటిస్తే చట్టబద్ధంగా బీసీలు పొందుతున్న ఇప్పుడున్న 23%రిజర్వేషన్ కూడా కోల్పోవలసిన పరిస్థితి ఆయన అన్నారు, తెలంగాణ అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఆమోదించారు తప్ప మిగతా ప్రక్రియను కొనసాగించలేకపోయారని అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు మరియు రాష్ట్రపతి వద్దకు తీసుకువెళ్లి వారిని కలిసి షెడ్యూల్ నైన్ లో రిజర్వేషన్ బిల్లు చేర్పించేలా ఒత్తిడి చేయలేకపోయారని, 73, 74 రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఆర్టికల్ 243- డి6 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలను మోసం చేయడం తగదని 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆయన కోరారు

# లక్ష్యాలను సాధించాలి



మనప్రజాప్రతినిధి//మెదక్‌జిల్లా :ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వచ్చే వార్షిక సంవత్సరానికి 6517.51 కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలులో సంబంధిత

**-వచ్చే సంవత్సరానికి రూ.6517.51కోట్లతో జిల్లా వార్షిక రుణప్రణాళిక**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్స్, వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో బ్యాంకుల రుణవితరణ మరియు బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై డీసీసీ/డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాస పథకం, స్వయం ఉపాధి, వివిధ రంగాలలో లక్ష్యాలు నిర్దేశించుకుని రుణాలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతాంగానికి లోన్లు మంజూరు చేయాలన్నారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు అందించి తోడ్పాటునందించాలని తెలిపారు. జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2024-25 ప్రకారం వివిధ రంగాలలో రూ. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా రూ 4366.84 కోట్లు (74.55%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం రూ. 3647.75 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ. 2857.75 కోట్లు (78.34%) మంజూరు చేయటం జరిగిందాని, పంట రుణాల లక్ష్యం రూ. 2267.25 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ. 1603.80 కోట్లు (70.74%) మంజూరు చేయదం జరిగిందని చెప్పారు. ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయడంలో చొరవ చూపుతున్న బ్యాంకర్స్ ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం 2025-26 వార్షిక ఋణ ప్రణాళికను ఆవిష్కరించారు. మొత్తం జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2025-26 కు రూ 6517.51 కోట్లు కేటాయించగా పంట రుణాలు రూ. 1977.46 కోట్లు, వ్యవసాయ రుణాలు రూ 3971.05 కోట్లు, ప్రాధాన్యత రంగానికి రూ. 5481.60 కోట్లుగా కేటాయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డీఓ శ్రీనివాస్, ఎల్ డి యం. నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ శ్రావ్య, వివిధ వాణిజ్య, సహకార మరియు ఆర్.ఆర్.బీ బ్యాంకుల కంట్రోలర్స్, బ్రాంచ్ మేనేజర్ లు, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ఒకే రోజు బారియాట్రిక్



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా:సమగ్ర వైద్య సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన లైఫ్ లైన్ తులసి హాస్పటల్ ఒక సంచలనాత్మక విజయం సాధించారు . ఒకేరోజు ఇద్దరు విదేశీ సోదరీమణులకు బేరియాట్రిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తద్వారా వారికి ఆరోగ్యం శక్తికి కొత్త మార్గాన్ని అందించింది .36, 29 సంవత్సరాల గల ఈ సోదరిమణులు ఒకరు 106.6 కిలోలు మరొకరు 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు అనారోగ్యకరమైన ఉపకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్ చైర్మన్ చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, బారియాటరిక్ సర్జన్ %డ% జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్ర చికిత్స మంగళవారం ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి అయ్యాయి. ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉభకాయానికి ఆలస్యం చేయకుండా చికిత్స చేయాలని ఇది ఆకస్మిక గుండెపోటు అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు ఇతర ప్రాణాంతక పరిస్థితులకు దారితీసి ఒక టైం బాంబ్ వంటిదని సాంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక ఉబకాయం ఉన్న రోగులకు బేరియాట్రిక్ మోటోబాలిక్ శస్త్ర చికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారమని అన్నారు.శస్త్ర చికిత్స తర్వాత ఇద్దరు సోదరీమణులు వారి పరిస్థితుల్లో ఆశాజనకమైన మెరుగుదలను కనబరిచారు అధిక రక్తపోటు స్లిప్ కొవ్వు కాలేయం కీళ్లనొప్పులు తగ్గాయి అన్నారు డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం శస్త్రసికిస విజయం మాత్రమే కాదు ఇద్దరు సోదరీమణులకు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవితానికి నాంది రాబోయే నెలల్లో వారు స్థిరంగా బరువు తగ్గడం మొత్తం ఆరోగ్యం శక్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆశించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల ఆకస్మికంగా తనిఖీ





మనప్రజాప్రతినిధి//మెదక్ :జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అందుతున్న బోధనను, మరియు ఇతర సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మెరుగైన బోధన సౌకర్యాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లాకు నూతన నర్సింగ్ కాలేజ్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా
## అన్నదాత రైతుల ఖాతాలలో



మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 18: వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,25,485 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. డెబిట్ డెబిట్ కానీ రైతులు సంబంధించిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి సంప్రదించగలరు. జూన్ -5 లోపు కొత్తగా పట్టా పుస్తకం వచ్చినవారు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి జూన్ -20 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

**-అవధులు లేని ఆనందంలో అన్నదాత**
**-రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ.**
**-జిల్లాలోని 2,25,490 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ.**
**-రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

# ఆన్ లైన్ దరఖాస్తులు



**-డి .డబ్ల్యు. ఓ హైమావతి**

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వికలాంగుల, వయో వృద్ధుల, సంక్షేమ శాఖ, ద్వారా అవసరమైన అర్హత కల్గిన వికలాంగులకు వివిధ సహాయక ఉపకరణములు ఉచిత పంపిణి చేయుటకు గాను అన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డి, డబ్ల్యు, ఓ. హైమావతి తెలిపారు, . 2025-2026 సంవత్సరమునకు గాను మెదక్ జిల్లా కు ఈ క్రింద తెలిపిన వివిధ సహాయక ఉపకరణములు, కేటాయించడమైనది. రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్(30), బ్యాటరి వీల్ చైర్(9), మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ (12), బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్ (1), హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్ వీల్చైర్ (3) ల్యాప్టాప్ (డిగ్రీ స్టూడెంట్స్ (10), ల్యాప్టాప్ (హైయర్ ఎడ్యుకేషన్) (5), టబస్ (7), 5%స్త్ర% స్మార్ట్ ఫోన్ (1), ట్రై సైకిల్స్ (4), వీల్ చైర్స్ (4), చంక కర్రలు (15), వినికిడి యంత్రములు(1), అంధుల చేతి కర్రలు(15), స్మార్ట్ కేన్ (7), ఎంసీఆర్ చెప్పుల్(7). పైన తెల్పిన సహాయ ఉపకరణముల మంజూరి కై అర్హత గల వికలాంగులు తేది. 07.06.2025 నుండి 18.06.2025 చేసుకోవచ్చును. నమోదు చేసిన దరఖాస్తుతో పాటు గా మెడికల్ బోర్డు ధ్రువ పత్రము, ఆదాయ ధ్రువ పత్రము కుల, నివాస ధ్రువ పత్రములు, వయస్సు ధ్రువ పత్రము, వైకల్యము కనిపించే పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (3), ప్రస్తుత విద్యా సంవత్సరములో విద్యనభ్యసిస్తున్న బోనఫైడ్ మరియు కళాశాల వారి లేఖ (రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్, లాప్ టాప్, టబస్, మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 జి స్మార్ట్ ఫోన్స్ (నిరుద్యోగ శారీరక వైకల్యము గల వారు రెట్రో పిట్టెడ్ మోటో రైజ్డ్ వెహికిల్ కొరకు నోటరీ చే అట్టేస్ట్ చేయబడిన రూ.100/- నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్ పై సెల్ఫ్ డిక్లరేషన్) జతపర్చిన దరఖాస్తులు తేది: 19.06.2025 సాయంత్రం 5.00 గం.!! లోపుగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా యందు అందజేయవలసినదిగా కోరారు.

# పట్టుబడిన వ్యక్తులు






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ సాయంత్రం సమయంలో బెండాలపాడు గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నారని తెలిసి ఏఈఓ అయినా గడ్డిగోపుల వినయ్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా ఐదుగురు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మిర్చి విత్తనాలను మరియు పత్తి విత్తనాలను అమ్ముతున్నారనే సమాచారంతో వెళ్లి చూడగా వారి దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా సుమారు 1025 మిర్చి విత్తన ప్యాకెట్లు మరియు 105 పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముతునారు. వీటి విలువ సుమారు 12,73,250/- రూపాయలు ఉంటుందని చెప్పినారు. పట్టుబడిన వ్యక్తుల వివరాలు భూ శివ నాయక్ తండ్రి పేరు:కూన కొమ్ముగూడెం గ్రామం, జూలూరుపాడు మండలం బానోత్ సాయి దుర్గాప్రసాద్ తండ్రి పేరు : మంచ్య,రుక్లతండా సుజాతనగర్ మండలం భూక్యా యోగి నంద తండ్రి పేరు:వీరులాల్,సీతంపేట బంజర,సుజాతనగర్ మండలం కారం అన్వేష్ తండ్రి పేరు:సత్యనారాయణ,బెండాపాడు గ్రామం,చంద్రుగొండ మండలం ఎన్నిక వీరభద్రం,తండ్రి పేరు పాపయ్య,బెండాలపాడు గ్రామం,చంద్రుగొండ మండలం. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్,జూలూరుపాడు.

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :గుండాల మండలం దామెరతోగు,నేతకాని గుంపు ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం రోజు గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు. అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు డిఎస్పి చంద్రబాను తమ చేతుల మీదుగా అక్కడ నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు. పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు. మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషాను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,ఎస్సై రవూఫ్ మరియు గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

గురువారం జూన్ 19 2025



# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీ హరి





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికఖమ్మంజిల్లా: బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో ఉన్నారని తెలుసుకొని హైదరాబాద్ నుంచి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశానని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి మీడియా ప్రతినిధులకు తెలిపారు.త్వరలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులతో సంప్రదించి ఒక తేదీ ఖరారు చేసుకుని, జిల్లా సమీక్షా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.అంతకుముందు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీ హరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

# వ్యాపార కేంద్రాలుగా మారిన ప్రైవేట్ పాఠశాలలు



మనప్రజాప్రతినిధి//తెలంగాణ: ఇష్టారీతినా ఫీజులు వసులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న పాఠశాల యాజమాన్యాలు భారంగా మారిన కూడా తమ పిల్లల భవిష్యత్తు ప్రైవేట్ లోనే అని తల్లిదండ్రుల ఆలోచన విద్యలేని వాడు వింతపశువు అన్న నానుడిని ఆసరా గా చేసుకుని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అధికంగా ఫీజులు వసులు చేస్తూ, విద్యను వ్యాపారంగా చేసుకుని విద్యార్థులకు కావలసిన ప్రతీది తమ వద్దే కొనే విధంగా ప్రణాళికలు చేసుకొని పాఠశాల అంటే నే ఒక వ్యాపార కేంద్రం అనే భావన కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారు.పిల్లలను తమ వద్ద చేర్చినట్లయితే బంగారు భవిత కి బాటలు వేస్తాం అంటూనే సరియైన అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతంతో పాఠశాలలు నడుపుతున్న వారేందరో ఉన్నారు. ప్రభత్వ నిబంధనలను పాటించని పాఠశాలలు అడుగడుగున వెలుస్తున్నాయ్.ప్రైవేట్ వారు పిల్లలపై వత్తిడి పెంచడం వలన ఎందరో విద్యార్థులు ఆ వత్తిడి తట్టుకోలేక మధ్యలోనే తనువు చాలీస్తున్నారు.ప్రైవేట్ లో లక్షలు



చెల్లించిన కూడా పిల్లల కు ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పించాలని లేదా ఇంటి వద్ద తల్లిదండ్రులే ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అజ్ఞాలు జారీ చేసే పాఠశాలలు ఎన్నో. కాబట్టి తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించాలి పాఠశాల అంటే కేవలం ప్రైవేట్ మాత్రమే కాదని ప్రభుత్వం పాఠశాలలు కూడా అని ప్రజలు తెలుసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,ఆర్థికంగా కాస్తోకుస్తో కూడబెట్టి ఆపై చదువులకు ఉపయోగ పడే విధంగా ఖర్చు చేస్తే వారి పిల్లల భవిష్యత్తు కి బంగారు బాటలు వేసిన వారవుతారు.ప్రభుత్వం పిల్ల ల బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసి వారికీ మంచి చదువు అందె విధంగా ముందుకు సాగుతున్నారు. మధ్యాహ్న భోజన పతకం తో పిల్లలకు మంచి పోషకాలు కలిగిన భోజనం అందిస్తున్నారు, చదవాలని గట్టి కోరిక ఉన్న విద్యార్థి ఎక్కడైనా చదవగలడు అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా క్రీడల్లో, సంస్కృతిక కార్యక్రమాల్లో, సేవ కార్యక్రమాల్లో రాణించడం చూస్తూనే ఉంటాం. అర్హతలున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు కాబట్టి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గడపగడప కి తిరిగి "బడి -బాట " కార్యక్రమాన్ని చేపట్టి తల్లిదండ్రులకు, ప్రభుత్వమ్ పిల్లలభవిష్యత్ కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని వాళ్లకి వివరించి వాళ్ల మనసులను మార్చే ప్రయత్నాలు చేశారు. విద్యార్థి బాగా చదివితే పాఠశాల పేరు చేప్పుకుంటారు, ఒకవేళ అంతంతా మాత్రం చదివితే పిల్లలని సరిగా పట్టించుకోరాని తల్లిదండ్రులపైకి నెట్టుతారు ఈ ప్రైవేట్ యాజ్యమాన్యాలు చివరగా ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలకు అనుమతినిచ్చేటప్పుడు అన్ని సదుపాయాలు ఉన్నాయా లెవా అని పరిశీలించి అనుమతివ్వాలని లేదంటే సందుల్లో నే ఇరుకు గదుల్లోనే సరియైన వెలుతురూ, గాలి లేని పాఠశాలలు ఎన్నో పుడతాయని ఒక సాధారణ మధ్యతరగతి విద్యార్థి తండ్రి గా నా మనోవేదన!

# మానవత్వం చాటుకున్న మగ్దుంపూర్ గ్రామం





**-మానవత్వం చాటుకున్న గ్రామస్తులు**

**-చనిపోయిన నిరుపేద కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం**

నంగునూరు, జూన్ 18 (ప్రజాప్రతినిధి):-చనిపోయిన నిరుపేద కుటుంబానికి గ్రామస్తులంతా అండగా నిలిచారు. తలా కొంత పోగేసి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామస్తుల సాయం నిరుపేద కుటుంబానికి భరోసానిచ్చింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో బుధవారం మరణించారు. దీంతో గ్రామస్థులు చందాలు వేసుకుని రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గ్రామస్థులు తోచినంత ఆర్థిక సహాయం అందించడంతో జమ అయిన డబ్బుల నుంచి రూ.35,000 ల నగదును, ఒక క్వింటాలు బియ్యాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందించారు.హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సాయం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న హరీశ్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5 వేలు పంపించారు. ఈ డబ్బులను బుధవారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో పేర్న రాజు కుటుంబ సభ్యులకు అందించారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి: నేరేడుచర్ల మండలం పత్తపురం గ్రామంలో ఈరోజు జరిగే గ్రామ సమావేశంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నిర్ణయం మేరకు జులై ఏడో తారీఖున జరిగే ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని గ్రామ గ్రామాన జెండా దిమ్మెల్లో జెండా ఎగర వెయ్యాలని మండల ఇంచార్జ్ బచ్చులకూరి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇది కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ, సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షులు ఆరే శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సిద్దపంగా రవి, ప్రధాన కార్యదర్శి చిత్రం వెంకటేష్, అధికార ప్రతినిధి ధారా వెంకటేష్, కోశాధికారి ధార గోవర్ధన్, మచ్చ వినోదు సిద్ధపంగా అంజి మచ్చ సాగర్ సిద్ధపంగ అజయ్ మచ్చ మధు ములకలపల్లి సతీష్ ధార గోపాల్ మచ్చ సోమేష్ మచ్చ పవన్ మచ్చ తరుణ్ మచ్చ కిరణ్ మచ్చ పిల్ల సోమయ్య ఆరే సైదులు పాల్గొన్నారు

# దర్జాగా ఖబ్జా

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :-రేజర్ల మంచినీళ్ళ కుంట చెరువు దర్జాగా ఖబ్జా ,ఖబ్జా పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో మంచినీళ్ళ కుంట చెరువుసుమారు 5 ఎకరాలు ఉందని, కొంతమంది వ్యక్తులు చెరువులో మట్టి పోసి కబ్జా చేశారని, ఒకప్పటి కాలంలో రేజర్ల ప్రజలకు దాహార్తి తీర్చేదని , ఆ చెరువు భూగర్భ జలాలకు ఉపయోగపడేదని, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, మంచినీళ్ల కుంట చెరువు కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని, మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవట్లేదని, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువును కబ్జా చేసిన కొంతమంది వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రేజర్ల గ్రామానికి చెందిన పి.అప్పిరెడ్డి, జి. కేశవరెడ్డి చింతల వెంకటరామిరెడ్డి, దేశి రెడ్డి నాగిరెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, జి. ప్రతాపరెడ్డి ,సుబ్బారెడ్డి, చింతల కోటిరెడ్డి, వి నాగ లింగా చారి, బి కేశవరెడ్డి ,రంగారెడ్డి తదితరులు కలెక్టర్ , ఇరిగేషన్ కార్యనిర్వహణ ఇంజనీరు శాఖ ఖమ్మం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాం